# ముండ్ల కిరీటము - NO THORN NO CROWN

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**మత్తయి సువార్త 27:29 ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడి చేతిలో నుంచి, ఆయన యెదుట మోకాళ్లూని యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి**

**ముండ్లు – శాపము: ఆదాము హవ్వలు పాపము చేసి తెచ్చుకున్న శాపమే ముండ్ల చెట్లు**

1. **ఆదికాండము 3:18 అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును;** పొలములోని పంట తిందువు;
   - i. **సంఖ్యాకాండము 33:55** అయితే మీరు మీ యెదుట నుండి ఆ దేశనివాసులను వెళ్లగొట్టని యెడల, **మీరు వారిలో ఎవరిని ఉండనిచ్చెదరో వారు మీ కన్నులలో ముండ్లు గాను** మీ ప్రక్కలలో శూలములు గాను ఉండి, మీరు నివసించు ఆ దేశములో మిమ్మును బాధపెట్టెదరు.
   - ii. **యెహోషువ 23:13** మీ దేవుడైన యెహోవా మీ యెదుట నుండి యీ జనములను కొట్టివేయుట మానును. మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన యీ మంచి దేశములో ఉండకుండ మీరు నశించువరకు **వారు మీకు ఉరిగాను బోనుగాను మీ ప్రక్కల మీద కొరడాలుగాను మీ కన్నులలో ముళ్లుగాను ఉందురు.**
2. **యోబు గ్రంథము 31:40 గోధుమలకు ప్రతిగా ముళ్లును యవలకు ప్రతిగా కలుపును మొలచును గాక.**
3. **సామెతలు 24:31 ఇదిగో దానియందంతట ముండ్ల తుప్పలు బలిసి యుండెను.** దూలగొండ్లు దాని కప్పియుండెను దాని రాతి గోడ పడియుండెను.
4. **యెషయా గ్రంథము 34:13 ఎదోము నగరులలో ముళ్లచెట్లు పెరుగును. దాని దుర్గములలో దురదగొండ్లును గచ్చలును పుట్టును అది అడవికుక్కలకు నివాసస్థలముగాను నిప్పుకోళ్లకు సాలగాను ఉండును**
   - i. **మత్తయి సువార్త 13:7 కొన్ని ముండ్లపొదలలో పడెను; ముండ్లపొదలు ఎదిగి వాటిని అణచివేసెను.**
   - ii. **యిర్మీయా 4:3** యూదావారికిని యెరూషలేము నివాసులకును **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ముళ్లపొదలలో విత్తనములు చల్లక మీ బీడుపొలమును దున్నుడి.**




5. హెబ్రీయులకు 6:8 అయితే ముండ్లతుప్పలును గచ్చ తీగెలును దానిమీద పెరిగినయెడల అది పనికిరానిదని విసర్జింపబడి శాపము పొందతగినదగును. తుదకది కాల్చివేయబడును.

యేసు ముండ్ల కిరీటము ధరించెను. గనుక శాపము ఆశీర్వాదముగా మారింది.

మొదటి కొరింథీయులకు 15:55 ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ?

మొదటి కొరింథీయులకు 15:56 మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే.

యెషయా గ్రంథము 55:13 ముండ్లచెట్లకు బదులుగా దేవదారువృక్షములు మొలుచును దురదగొండిచెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును అది యెహోవాకు ఖ్యాతిగాను ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచన గాను ఉండును.